ప్రజాశక్తి

సోమవారం 19 డిసెంబర్ 2022

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

కనీస వేతనం కోసం పోరాటాలు

◆ సుప్రీం ఆదేశం మేరకు రూ.26 వేలు ఇవ్వాల్సిందే.. ◆ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుంటాం
◆ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు
◆ ఘనంగా సిఐటియు అనకాపల్లి జిల్లా 12వ మహాసభ ప్రారంభం
◆ ఎరుపెక్కిన పరవాడ, భారీ కార్మిక ర్యాలీ, బహిరంగ సభ



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, పరవాడ విలేకరి

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలుచేసే వరకూ ఐక్య పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. కనీస వేతనం చెల్లించకపోతే వచ్చే ఏడాది మార్చిలో చేపట్టబోయే చలో అసెంబ్లీకి కార్మికులు లక్షలాదిగా తరలిరావాలన్నారు. సిఐటియు అనకాపల్లి జిల్లా 12వ మహాసభలు సందర్భంగా ఆదివారం పరవాడలోని సంతబయలు సెంటర్‌లో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు వారి సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఐక్యంగా పోరాడాలన్నారు. పెట్రోల్, మిగతా 2లో..



పరవాడలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న వందలాది మంది కార్మికులు

సాగర తీరంలో ఐఎఎస్‌ల తయారీ కర్మాగారం

◆ సువిశాల ప్రదేశంలో సివిల్స్‌కు శిక్షణ
◆ హైదరాబాద్, ఢిల్లీ నుంచి కోర్సు ఎక్స్‌పర్ట్‌లు
◆ ఏటా రూ.5 లక్షల విలువైన పుస్తకాలు అందజేత
◆ 'ప్రజాశక్తి'తో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డివి.రమణమూర్తి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సువిశాల ప్రదేశం.. ఆహ్లాదకర వాతావరణం... జాతీయ స్థాయిలో నైపుణ్యాలను అందించగల శిక్షకులు.. పోటీ ప్రపంచంలో ఎలాంటి పరీక్షలకైనా విద్యార్థులను సిద్ధం చేసేలా అన్ని రకాల మౌలిక వసతులు, మానవ వనరులు, హంగులతో కూడిన ప్రాంగణం అది. విశాఖలోని సాగర తీరానికి అభిముఖంగా రుషికొండలో ఎకరా స్థలంలో నిర్మించబడిన మేధో సౌధమిది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ పేరిట వెలుగొందుతున్న ఈ జ్ఞాన శిఖరం.. ఏడాది కాలంగా ఉద్యోగార్థులు, వైజ్ఞానిక నిపుణులు, విద్యావేత్తల ప్రసంశలను అందుకుంటోంది. ఐఎఎస్ పట్ల ధృఢ సంకల్పం కలిగిన విద్యార్థులకు ఇదో కల్పవృక్షమనే చెప్పొచ్చు. విశాఖలో వెలసిన ఈ స్టడీ సర్కిల్ సంస్థ భవిష్యత్‌లో ఐఎఎస్‌లను ఉత్పత్తి చేసే కర్మాగారం కాగలదన్న రీతిలో అన్ని హంగులతో ఏర్పాటు కావడం విశేషం. ఈ సంస్థకు విశాఖ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డివి.రమణమూర్తి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏడాది కాలంగా సివిల్స్ కోచింగ్ ఇక్కడ ఎలా జరుగుతుందన్న విషయాన్ని 'ప్రజాశక్తి'కి ఆయన వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..





సివిల్స్ ఇతర సర్వీసుల కోచింగ్ ఎలా జరుగుతోంది ? రాష్ట్రంలో ఎక్కడెక్కడ ఏ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు ?

ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్ (ఎపి స్టడీ సర్కిల్)కు రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో బ్రాంచీలు ఉన్నాయి. విశాఖలో సివిల్స్ సర్వీసెస్‌కు వెళ్లే అభ్యర్థులకు మాత్రమే కోచింగ్ ఇస్తున్నాం. విజయవాడలో ఎపి పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఎపిపిఎస్‌సి)కి, తిరుపతి కేంద్రంలో దిగువ శ్రేణి ఉద్యోగాలు క్లర్క్‌లు, కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షలకు శిక్షణ మిగతా 2లో..

వర్ష ప్రచారంతో రైతుల్లో ఆందోళన

▶ వార్త 5లో..

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై పోరాటం

▶ వార్త 8లో..

'జనరల్ బోగీ' కవితా సంపుటి ఆవిష్కరణ

▶ వార్త 5లో..

డ్రగ్స్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నూతన సంవత్సర వేడుకలను ప్రధాన లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ విక్రయానికి ప్రయత్నించిన ఐదుగురు యువకులను నగర పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను ఆదివారం సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిపి - 2 ఆనంద్ రెడ్డి వెల్లడించారు. త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కామత్ హోటల్ వద్ద నిషేధిత మాదక ద్రవ్యమైన ఎండిఎంఎను అమ్ముతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతంలో దాడి చేసి నగరానికి చెందిన సుంకర ప్రశాంత్, రత్నాల విష్ణువర్ధన్, ఉజ్జల కరుణాకర్, గుజ్జారపు వినాయక భాగ్య తేజ, కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన సయ్యద్ అజార్ అలీలను అరెస్టు చేశారు. వారి నుంచి 70 గ్రాముల ఎండిఎంఎ నిషేధిత మాదకద్రవ్యం లభ్యమైంది. ఈ మాదకద్రవ్యాలను వారు బెంగళూరు నుండి విశాఖకు రప్పించి ఇక్కడ ఉన్న కాలేజీ యువతను ప్రధానంగా చేసుకొని అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రధాన నిందితుడు సుంకర ప్రశాంత్, అతని స్నేహితుడు బెంగళూరుకు చెందిన సయ్యద్ అజార్ అలీ రెండు లక్షల రూపాయల నగదు పంపి 90 గ్రాముల ఎండిఎంఎను విశాఖకు రప్పించారని, అనంతరం తెలిసిన వ్యక్తుల ద్వారా గ్రామును రూ.4 వేలు నుంచి 5 వేలుకు అమ్మకాలు చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. విశాఖ నగరానికి తీసుకువచ్చిన దానిలో కంచరపాలెంకు చెందిన దినేష్ ద్వారా 20 గ్రాములు విక్రయించినట్టు పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే దాడులు చేపట్టారు. దినేష్ పరారీలో ఉన్నాడు. అతని కోసం గాలిస్తున్నారు. ఇదే ఏడాది జూలైలో వారు 50 గ్రాముల డ్రగ్స్ విశాఖకు తీసుకువచ్చి విక్రయించారని, అందులో లాభం రావడంతో మరొకసారి నూతన సంవత్సర వేడుకలను లక్ష్యంగా పెట్టుకుని ఈ డ్రగ్స్‌ను విశాఖ మిగతా 2లో..

సన్ సినోరా బరితెగింపు

వ్యర్థ జలాల అవుట్‌లెట్లను రహదారిమీదకు వదిలేసిన యాజమాన్యం
వ్యర్థాల దుర్వాసనతో అవస్థలు పడుతున్న జనం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

సాగర్‌నగర్ దగ్గరగల సన్ హోటల్ మేనేజిమెంట్ కాలేజీ యాజమాన్యం నెలల తరబడి బరితెగింపునకు దిగింది. హాస్టల్ నిర్వహిస్తూ ఆ వ్యర్థాలనూ, లోపల టాయ్‌లెట్స్ వ్యర్థాలనూ రహదారిపైకి అవుట్‌లెట్ల ద్వారా వదిలేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో సాగర్‌నగర్ - ఎండాడ మధ్యలో నిత్యం రాకపోకలు సాగించే వేలాది మంది అవస్థలు పడుతున్నారు. దుర్గంధం నెలల తరబడి వస్తున్నా, స్థానిక ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నా జివిఎంసి అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో గోకరాజు గంగరాజు నిర్వహణలో ఇది ఉండేది. సన్ సినోరా యాజమాన్యం దీన్ని స్వాధీనం చేసుకున్నాక హాస్టల్ మేనేజిమెంట్ చేపడుతోంది. ఆ యాజమాన్యం వ్యర్థాలను నిర్వహించే తీరు అత్యంత దారుణంగా ఉంది. రాజకీయ పలుకుబడితో నెట్టుకుంటూ అభ్యంతరాలను లెక్కచేయనితనంతో వ్యవహరిస్తుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రూ.కోట్లలో లాభాలొస్తున్నా... నిర్వహణా వైఫల్యాలు

రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విద్యార్థులు ఇక్కడ హోటల్ మేనేజిమెంట్ కోర్సుల్లో రూ.లక్షలు వెచ్చించి చేరుతుంటారు. వీరికి మెస్, హాస్టల్ నిర్వహణను 'సన్ సినోరా' నిర్వహిస్తోంది. రూ.కోట్లలోనే ఏటా ఈ సంస్థ యాజమాన్యం ఆర్జిస్తోంది. కోర్సులను పూర్తిచేసిన విద్యార్థులు వేర్వేరు చోట్ల హోటల్స్‌లో చెఫ్‌లుగా చేరుతుంటారు. భవనం లోపల వంటలు, టాయ్‌లెట్లకు సంబంధించిన నిర్వహణ మిగతా 2లో..



వ్యర్థాలను రోడ్డుపైకి వదిలేస్తున్న సన్ సినోరా సంస్థ

మొదటి పేజీ తరువాయి..



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర నాయకులు బేబిరాణి



కార్యదర్శి నివేదికను ప్రవేశపెడుతున్న కోటేశ్వరరావు

కనీస వేతనం కోసం పోరాటాలు

నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాలను ప్రభుత్వాలు పెంచడంలేదన్నారు. ఫార్మా కంపెనీలు లాభాలు గడిస్తున్నా కార్మికులకు సరైన వేతనాలు చెల్లించడం లేదన్నారు. కాలుష్య నియంత్రణకు ర్యాంకీ చర్యలు చేపట్టడంలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్ ఆస్తులను పంచుకొని ప్రయివేటీకరించాలని చూస్తున్నాయన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను పోరాటాలతో అడ్డుకుంటామని తెలిపారు. ఆశా, అంగన్‌వాడీ, విఒఎ, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సేవలను గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించి సదుపాయాలన్నీ వర్తింపజేసే వరకూ పోరాటం చేయాలన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ ఫార్మా, సెజ్, ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. తాడి, తానాం ప్రజలకు పరిహారం చెల్లించి.. సురక్షిత ప్రాంతానికి తరలించి వారి ఆరోగ్యాలను కాపాడాలన్నారు. ఈ గ్రామాలను తరలిస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చినా అమలుచేయలేదన్నారు. కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోట్ల రూపాయల రాయితీలు పొందిన యజమానులకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులపై చేస్తున్న దాడులను పోరాటాలతో తిప్పికొట్టి హక్కులను కాపాడుకోవాలన్నారు.

ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ ప్రభుత్వం ధరలు పెంచి సామాన్యుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందన్నారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.రాము, నాయకులు వివి.శ్రీనివాసరావు, జి.దేముడునాయుడు, సత్తిబాబు, పరమేశ్వరరావు, చంద్రశేఖర్, ఎపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగశేషు, ఐకెపి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రూపావతి, మధ్యాహ్న భోజన పథకం జిల్లా అధ్యక్షులు ప్రసన్న, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సత్యవతి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీనియర్ నాయకులు కుమారి తదితరులు మాట్లాడారు.

భారీ ప్రదర్శన

మహాసభల సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్మికులు రెండు ర్యాలీలుగా బహిరంగ సభ వద్దకు చేరుకున్నారు. పరవాడ తహాశీల్దార్ కార్యాలయం నుంచి ఒక ర్యాలీ, సినిమా థియేటర్ జంక్షన్ నుంచి మరో ర్యాలీగా కార్మికులు వచ్చారు. ర్యాలీకి ముందు మహిళల కోలాటం, డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి.

కార్పొరేట్లకు ప్రజా సంపదను కట్టబెడుతున్న ప్రభుత్వం : బేబిరాణి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ప్రజా సంపదను కారుచౌకగా కట్టబెడుతున్నాయని, కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు రాష్ట్ర నాయకులు బేబి రాణి అన్నారు. కోటి వీరయ్య నగర్‌లో సిఐటియు జిల్లా మహాసభకు హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి ఆమె ప్రారంభోపాన్యాసం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ప్రజా, కార్మిక సంక్షేమం పట్టడం లేదన్నారు. కోవిడ్ కాలంలో వేలాది మంది మృతిచెంది, కోట్లాది మంది ఇబ్బందులకు గురైనా మోడీ సర్కారు పట్టించుకోలేదన్నారు. అదే సమయంలో కార్పొరేట్లకు మాత్రం కోట్ల రూపాయల ప్రజల ఆస్తులను కట్టబెట్టారని విమర్శించారు. రైల్వే, ఎయిర్‌పోర్టులు, స్టీల్‌ప్లాంట్, ఎల్ఐసి.. ఇలా అన్నింటినీ కేంద్రం ప్రయివేటుపరం చేస్తోందన్నారు. పోరాటాలతో ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు

తొలిరోజు ఇలా..

మహాసభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.నర్సింగరావు పరిశీలకులుగానూ, శంకరరావు, సత్తిబాబు, నాగశేషు అధ్యక్ష వర్గంగానూ వ్యవహరించారు. సంతాప తీర్మానాన్ని వివి శ్రీనివాసరావు ప్రవేశపెట్టారు. అమరులకు మహాసభలో నివాళ్లర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

సన్ సినోరా బరితెగింపు

అస్తవ్యస్తంగా ఉందని తెలుస్తోంది. ఈ భవనానికి ఎదురుగా ఉండే రోడ్డుపైనే బహిరంగంగా పెద్ద గోతులు తీసేసి లోపల నుంచి వ్యర్థాలన్నిటినీ యాజమాన్యం వదిలేస్తోంది. ఈ భవనానికి ఎదురుగా జనం నిత్యం నడిచే రహదారి ఉంది. దీనిపై ఏరులా వ్యర్థాలు పారుతున్నాయి. రహదారిపైకి లోపల వ్యర్థాలన్నిటినీ వదిలేయడంతో స్థానిక ప్రజలు గతంలో పలుమార్లు అభ్యంతరం చెప్పినా బేఖాతరు చేస్తూ సంస్థను నడిపించడం పలు విమర్శలకు తావిస్తోంది. జివిఎంసి పారిశుధ్య విభాగ అధికారులకు సమాచారం ఉన్నా సరే పట్టించుకోవడం లేదంటూ స్థానిక అపార్టుమెంట్ వాసులు వాపోతున్నారు. ఈ రహదారి నుంచి నడిచి వెళ్లేవారు, వాహనాలపై వెళ్లేవారు వ్యర్థాలను తప్పించుకుని వెళ్లలేని స్థితి ఎదురవుతోంది. తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో దాన్ని పీల్చలేక ముక్కులు మూసుకుంటూ ఈ రహదారి నుంచి వెళ్లడం కనిపిస్తోంది. ఇదే కొనసాగితే ఈ ప్రాంతంలో సన్ సినోరే యాజమాన్య నిర్లక్ష్యం వల్ల జబ్బులు కూడా వ్యాపిస్తాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సాగర తీరంలో ఐఎఎస్‌ల తయారీ కర్మాగారం

అందిస్తున్నాం. విశాఖలో జనవరి 2022లో సివిల్స్ కోచింగ్ ప్రారంభించాం. మొదటి బ్యాచ్‌లో వంద మంది శిక్షణ పొందారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో కోర్సు వీరికి పూర్తయ్యింది. కొత్త బ్యాచ్ (సెకండ్ బ్యాచ్) అక్టోబర్ నుంచి ప్రారంభించాం. బాయ్స్ 70, గర్ల్స్ 30 మంది శిక్షణ పొందుతున్నారు.

ఎలా శిక్షణ ఇస్తున్నారు ? ఫ్యాకల్టీలు ఎక్కడ నుంచి వస్తున్నారు ?

సివిల్ సర్వీస్ అభ్యర్థులకు 9 నెలల కోచింగ్ ఇస్తున్నాం. హైదరాబాద్, ఢిల్లీల నుంచి సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌లు రెగ్యులర్‌గా వస్తున్నారు. ప్రిలిమినరీ, మెయిన్స్‌కు ఒకేసారి కోచింగ్ ఇస్తున్నాం. మెయిన్స్‌లో 5 సబ్జెక్టులకు కోచింగ్ ఇస్తున్నాం. ఒక విద్యార్థికి 9 నెలల శిక్షణా కాలంలో రూ.8వేలు బుక్స్ అలవెన్స్‌గా ఇస్తున్నాం. ఒక విద్యార్థిపై రూ.2200 నెలకు ఖర్చుచేస్తూ పూర్తిగా భోజనం, ఇతర వసతులు కల్పిస్తున్నాం. వీరికి ఇక్కడే అధునాతన భవనాన్ని ఎకరా పది సెంట్ల స్థలంలో రుషికొండలోని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) గుడి దిగువన ప్రశాంత, విశాల ప్రాంగణంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవన సముదాయం పేరిట నిర్మించాం. ప్రతి ఏటా ఇక్కడ లైబ్రరీలోకి రూ.5 లక్షల విలువైన పోటీపరీక్షలు, ఇతర మ్యాగజైన్ పుస్తకాలను కొనుగోలు చేసి పెడుతున్నాం. 24 మ్యాగజైన్‌లు, 12 పత్రికలను ఇక్కడకు రప్పిస్తున్నాం. విద్యార్థులను చిన్న గదిలో నలుగురిని, పెద్ద గదిలో ఆరుగురిని పెట్టాం. ప్రతి రూమ్‌కి ఒక పత్రిక పంపుతున్నాం.

ఫ్యాకల్టీలు పూర్తిగా ఉన్నారా?

రెగ్యులర్ ఫ్యాకల్టీలు లేరు. అంటే జీతంతో పనిచేసే వారన్నమాట. హైదరాబాద్, ఢిల్లీ కేంద్రాల నుంచి సబ్జెక్ట్ నిపుణులు రెగ్యులర్‌గా వస్తున్నారు. కొంతమందిని స్థానికంగా ఉన్నవారిని వినియోగిస్తున్నాం. ఢిల్లీ నుంచి వచ్చేవారు ఎన్ని రోజులు క్లాస్‌లు చెబితే రోజుకు రూ.10 వేలు చొప్పున, హైదరాబాద్ నుంచి వచ్చే వారికి రూ.7 వేలు చొప్పున రోజుకు చెల్లిస్తున్నాం. ఒక బ్యాచ్ (సుమారు ఏడాది కాలం)కి బడ్జెట్ రూ.10 కోట్లు ఖర్చవుతోంది. అయితే ఈ స్టడీ సర్కిల్ సెంటర్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకున్న ప్రతి విద్యార్థి ఏదో ఒక స్థాయిలో పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు.

సమస్యలేమైనా ఉన్నాయా ?

శిక్షణ, వసతుల వరకూ ఎలాంటి సమస్యా లేదు. అయితే మొత్తం ప్రాంగణానికి కాంపౌండ్ వాల్ నిర్మించాల్సి ఉంది. ఇంటర్నల్ రహదారులు సరిగ్గా లేవు. ల్యాండ్‌స్కేపింగ్ జరగాల్సి ఉంది. శిక్షణ పొందుతున్న వారికి ఆటవిడుపు లేదు. ఆట స్థలం కోసం వీరు కోరుతున్నారు. అంతేగాక సివిల్స్ కోచింగ్ కోసం అన్ని వసతులతో ఇనిస్టిట్యూట్‌ను అయితే డవలప్ చేశాం., కానీ ఫ్యాకల్టీలు పూర్తిగా లేరు. జాగ్రఫీ, పొలిటికల్ సైన్స్, హిస్టరీ, ఎకనామిక్స్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ సైన్స్‌కు ఫ్యాకల్టీలు అవసరం. ఆంధ్రా యూనివర్సిటీలో సబ్జెక్టులు చెప్పేవారున్నా పోటీ పరీక్షలకు సరిపోరు.

డ్రగ్స్ ముఠా అరెస్టు

తెప్పించినట్టు డిసిపి తెలిపారు. నిందితుల నుంచి ఆరు మొబైల్ ఫోన్లు, ఒక కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఎడిసిపి త్రినాథ్‌ను, అతని బృందాన్ని డిసిపి అభినందించారు.

626వ రోజుకు జెఎసి దీక్షలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను పోరాటాలతో అడ్డుకుంటామని హెచ్‌పిసిఎల్, హెచ్ఎస్ఎల్ కార్మికులు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు ఆదివారానికి 626వ రోజుకు చేరాయి. దీక్షల్లో లింగస్వామి, మహమ్మద్ గౌస్ లాల్ పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుపై అవగాహన

కలెక్టరేట్ : ఒక యూనిట్ విద్యుత్ ఆదా చేస్తే రెండు యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసినట్లేనని ఎపిఇపిడిసిఎల్ జోన్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.సత్య నారాయణ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక క్వీన్ మేరీ సెకండరీ స్కూల్‌లో విద్యుత్ పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
I.A. No. 402/2022 in
O.S. No. 161/2022

Between:
Guthula Ganapathi Rao ***...Petitioner***
AND
1. Andaluri Brahmaji Rao
2. Andaluri Satish Babu
3. Smt. Andaluri Naga Rama Lakshmi rep. by her brother and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao ***...Respondents***

R-2: Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged about 41 years, Private Employee, R/o. Dr.No. 44-5-23/1, (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam JCJC.

R-3: Smt. Andaluri Naga Rama Lakshmi, aged about 39 years, W/o. Sri Kalla Hemanth KUmar and D/o. Andaluri Brahmaji Rao, Now residing in 47, Lamplighter Lane, Chelmsford, Massachusettas, USA 01863, rep. by her brogher and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged bout 41 years, Private Employee, r/o. Dr.No. 44-5-23/1 (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam.

పై నంబరు పిటిషన్‌లో 2, 3 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-12-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి **I.A. No. 624/2022** *ఉత్తర్వుల ప్రకారం)*

బి.ఎస్.ఆర్.కృష్ణ, అడ్వకేట్, కాకినాడ
జి.వి.రమణ
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
16-12-2022 సెల్: 9440950388

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
I.A. No. 401/2022 in
O.S. No. 161/2022

Between:
Guthula Ganapathi Rao ***...Petitoner***
AND
1. Andaluri Brahmaji Rao
2. Andaluri Satish Babu
3. Smt. Andaluri Naga Rama Lakshmi rep. by her brother and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao ***...Respondents***

R-2: Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged about 41 years, Private Employee, R/o. Dr.No. 44-5-23/1, (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam JCJC.

R-3: Smt. Andaluri Naga Rama Lakshmi, aged about 39 years, W/o. Sri Kalla Hemanth KUmar and D/o. Andaluri Brahmaji Rao, Now residing in 47, Lamplighter Lane, Chelmsford, Massachusettas, USA 01863, rep. by her brogher and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged bout 41 years, Private Employee, r/o. Dr.No. 44-5-23/1 (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam.

పై నంబరు పిటిషన్‌లో 2, 3 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-12-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి **I.A. No. 623/2022** *ఉత్తర్వుల ప్రకారం)*

బి.ఎస్.ఆర్.కృష్ణ, అడ్వకేట్, కాకినాడ
జి.వి.రమణ
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
16-12-2022 సెల్: 9440950388

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
I.A. No. 400/2022 in
O.S. No. 161/2022

Between:
Guthula Ganapathi Rao ***...Petitioner***
AND
1. Andaluri Brahmaji Rao
2. Andaluri Satish Babu
3. Smt. Andaluri Naga Rama Lakshmi rep. by her brother and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao ***...Respondents***

R-2: Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged about 41 years, Private Employee, R/o. Dr.No. 44-5-23/1, (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam JCJC.

R-3: Smt. Andaluri Naga Rama Lakshmi, aged about 39 years, W/o. Sri Kalla Hemanth KUmar and D/o. Andaluri Brahmaji Rao, Now residing in 47, Lamplighter Lane, Chelmsford, Massachusettas, USA 01863, rep. by her brogher and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged bout 41 years, Private Employee, r/o. Dr.No. 44-5-23/1 (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam.

పై నంబరు పిటిషన్‌లో 2, 3 రెస్పాండెంట్స్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-12-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి **I.A. No. 622/2022** *ఉత్తర్వుల ప్రకారం)*

బి.ఎస్.ఆర్.కృష్ణ, అడ్వకేట్, కాకినాడ
జి.వి.రమణ
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
16-12-2022 సెల్: 9440950388

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అనపర్తి
O.S. No. 161/2022

Between:
Guthula Ganapathi Rao ***...Plaintiff***
AND
1. Andaluri Brahmaji Rao
2. Andaluri Satish Babu
3. Smt. Andaluri Naga Rama Lakshmi rep. by her brother and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao ***...Defendants***

D-2: Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged about 41 years, Private Employee, R/o. Dr.No. 44-5-23/1, (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam, Visakhapatnam JCJC.

D-3: Smt. Andaluri Naga Rama Lakshmi, aged about 39 years, W/o. Sri Kalla Hemanth KUmar and D/o. Andaluri Brahmaji Rao, Now residing in 47, Lamplighter Lane, Chelmsford, Massachusettas, USA 01863, rep. by her brogher and GPA Holder, Andaluri Satish Babu, S/o. Brahmaji Rao, aged bout 41 years, Private Employee, r/o. Dr.No. 44-5-23/1 (Up), Ganesh Temple Street, Thatichetlapalem, H/o. Akkayyapalem, Visakhapatnam.

పై నంబరు దావాలో 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 30-12-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి **I.A. No. 621/2022** *ఉత్తర్వుల ప్రకారం)*

బి.ఎస్.ఆర్.కృష్ణ, అడ్వకేట్, కాకినాడ
జి.వి.రమణ
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
16-12-2022 సెల్: 9440950388

మహారాజశ్రీ గాజువాక జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెంబరు 29/2021,
డిస్ప్యూటు నెంబరు 211/2018

మధ్య:
మార్గదర్శి చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ కూర్మన్నపాలెం బ్రాంచ్ ...డిక్రీహోల్డర్
మరియు: మానుపాటి రామకృష్ణ మరియు ఇతరులు . . . జడ్జిమెంట్ డెబీటర్స్

వేలం నోటీసు

పై నెంబర్ ఇ.పి.లో డిక్రీహోల్డర్‌కు రావలసిన బాకీ నిమిత్తం శ్రీమానుపాటి రామకృష్ణ, తండ్రి మసేను (జె.డి.ఆర్-1)కు చెందిన ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలం జరిపించుటకు డిక్రీ పొందిన కంపెనీ వారు ఉత్తర్వులు పొంది యున్నారు. **తే.05-01-2023దిన** శ్రీకోర్టు వారి ఎదుట వేలం జరుగునని, వేలంలో పాల్గొన దలచిన వారు పై కోర్టు ఎదుట హాజరై వేలం షరతులకులోబడి పాల్గొనవచ్చునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

వేలం ఆస్థి షెడ్యూల్ : విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి జిల్లా రిజిస్ట్రార వారి పరిధిలో చేరిన లంకెలపాలెం సబ్ రిజిస్ట్రీ, అగనంపూడి, తలారి వానిపాలెం గ్రామం తాలూకా ప్లాట్ నెంబర్ 15 సర్వే నెంబర్ 1 దాఖలా 222.22 చదరపు గజాలు లేక 185.8 చదరపు మీటర్ల స్థలం అందలి నిర్మాణ మధ్యలో ఉన్న రెండు అంతస్తుల ఆర్‌సిసి భవనం డోర్ నెంబర్ 4-16/2/1 అసిస్మెంట్ నెంబర్ 1086466289, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల ఆస్తికి హద్దులు :
ఉత్తరం : 30 అడుగుల రోడ్డు,
దక్షిణం : ప్లాట్ నెంబరు 21లో గల ఖాళీ స్థలం
తూర్పు : ప్లాట్ నెంబరు 14లో గల ఖాళీ స్థలం
పడమర: ప్లాట్ నెంబర్ 16లో గల ఖాళీ స్థలం

మెజర్మెంట్స్ :-
తూర్పు : 50 అడుగులు లేక 15.24మీటర్లు
పడమర: 50 అడుగులు లేక 15.24 మీటర్లు
ఉత్తరం : 40 అడుగులు లేక 12.19 మీటర్లు
దక్షిణం : 40 అడుగులు లేక 12.19 మీటర్లు
డిక్రీహోల్డర్ విలువ : రూ.10,00,000/-లు
అమిన్ విలువ : రూ.40,00,000/-లు
రుణగ్రస్తుని విలువ : పొందుపరచబడలేదు

వేలం తేదీ : 05-01-2023
తరువాత వాదన : 19-01-2023

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
పి.మురళీగోపాల్
యమ్ పార్వతీశం, అడ్వకేట్లు
గాజువాక, విశాఖపట్నం
సెల్ : **9848320248, 9849203626**

విఆర్‌ఒలపై పని ఒత్తిడి తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీ రామ్మూర్తి

ప్రజాశక్తి -తగరపువలస : విఆర్‌ఒలపై పని ఒత్తిడి తగ్గించాలని విఆర్‌ఒల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్లె శ్రీరామ్మూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని తాళ్లవలసలో సంఘం జిల్లా అధ్యక్షులు పోతిన వెంకటఅప్పారావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ తొలి సమావేశంలో శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో విఆర్‌ఒలపై తీవ్రమైన పని ఒత్తిడి వల్ల మానసిక రుగ్మతలు, అనారోగ్యం పాలౌతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో విఆర్‌ఒలు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎస్‌టి రామకాసు, కార్యదర్శి అనంతరామయ్య, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి జి దేవరాజ్, భీమిలి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంవి సుబ్బారావు,ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-పద్మనాభం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆర్థిక సహకారంతో విశాఖపట్నం సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని విజయానందపురం ఉన్నతపాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన కనిపించింది. విజయానందపురం, చిన్నాపురం, నేరేళ్ల వలస, కొయ్యపేట, బుడ్డివలస తదితర గ్రామాల నుంచి దాదాపు 800 మంది రోగులు వైద్యశిబిరానికి వచ్చారు. పదిమంది వైద్యులు శిబిరంలో పాల్గొని, రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందజేశారు. ఆపరేషన్లు, మెరుగైన వైద్యసేవలు అవసరమైన వారికి ఆటోల్లో తరలించి, పరీక్షల అనంతరం తిరిగి గ్రామానికి తీసుకొచ్చారు. విశాఖ సేవాసమితి జిల్లా అధ్యక్షుడు టిఆర్ఎస్ఎన్ నాయుడు, జిల్లా కోఆర్డినేటర్ రాఘవరావు, వైద్య విభాగం సమన్వయకర్త బి సాయికుమార్, సేవదళ్ కోఆర్డినేటర్ ఆర్ఎ నాయుడు, గ్రామీణ జిల్లా కోఆర్డినేటర్ ఈశ్వరరావు.రైల్వే ఏరియా సమితి కన్వీనర్ మోహనరావు పాల్గొన్నారు.

ఘనంగా కాపుల వనసమారాధన

ప్రజాశక్తి - ఆరిలోవ : కాపు యువసేన ఆధ్వర్యంలో ఆదివారం ముడసర్లోవ పార్కులో కాపు కుటుంబ వనసమారాధన నిర్వహించారు. రాజకీయాలకతీతంగా కుటుంబాలతో పాల్గొని కాపులంతా సరదాగా సందడిగా గడిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్సస్ సిఈఒ గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరించాయి. అనంతరం కాపుల సంక్షేమానికి కృషి చేసిన పలువురిని సత్కరించారు. కోరాడ రాజబాబు, తూర్పు కాపు విశాఖ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కోట రాజీవ్, గంట్ల శ్రీనుబాబు, మీసాల రామలక్ష్మణులు, సుంకర రమణమూర్తి, ప్రొఫెసర్ సూరప్పడు, సమయం హేమంత్ కుమార్, ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ, సేనాపతి వెంకటేష్ పాల్గొన్నారు.

26న విశాఖలో కాపుల బహిరంగసభ

ప్రజాశక్తి -ఆనందపురం : ఈ నెల 26న విశాఖ ఎఎస్.రాజా కాలేజీ ప్రాంగణంలో నిర్వహించే కాపుల బహిరంగ సభ జయప్రదం చేయాలని ఆనందపురం మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడివాడ శివకృష్ణ కోరారు. సభకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం ఆనందపురంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కాపు నేతలు మీసాల నాగేశ్వరరావు, మీసాల సత్యనారాయణ, రామనాయుడు, గోవింద్, నాగరాజు, సన్యాసినాయుడు, అభి, అప్పలనాయుడు, సంతోష్ పాల్గొన్నారు.

సందడిగా వార్షికోత్సవం

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని గుడిలోవ సరస్వతీ విజ్ఞాన విహార్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల పలు సాంస్కృతిక కార్యక్రమాలు, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఎంఇఒ ఎన్.పద్మావతి, విజ్ఞాన విహార్ చైర్మన్ పివి. నారాయణరావు, వైసిపి నేత మజ్జి వెంకటరావు, పంచాయతీరాజ్ ఎఇ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వంద మందికి ఉచిత కంటి పరీక్షలు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న యూనియన్ నేత రమణ

ప్రజాశక్తి -గాజువాక : స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంగవరం చావిడి వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సిఐటియు కేవలం కార్మిక సమస్యలకే పరిమితం కాకుండా ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. యూనియన్ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, మానవ శరీరంలో అన్ని అవయవాల కంటే కళ్లు ముఖ్యమైనవి, నేడు టీవీలు, సెల్‌ఫోన్ల ప్రభావంతో చిన్నారులు సైతం దృష్టిలోపం సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కంటి వైద్యశిబిరంలో వంది మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించగా, దృష్టిలోపమున్న వారికి సాయి ఆప్టికల్స్ ఉచిత మందులతోపాటు సగం ధరకే కళ్లద్దాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు. యు.సోమేష్, పి మసేను, వై శ్యామ్‌సుందర్, కె మహేష్, వి సోమేష్, పి పోలరాజు, వి ఎల్లాజీ, కె శివ, ఎరిపిల్లి ఎల్లాజీ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు జట్లు ఎంపిక



రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ప్రజాశక్తి -తగరపువలస : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని దాకమర్రిలో రెండ్రోజులుగా నిర్వహిస్తున్న అండర్-17 బాలబాలికల క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. వీటిల్లో ప్రతిభ చూపిన 22 మంది బాలురు, 20మంది బాలికలతో కూడిన జిల్లా జట్టును కృష్ణా జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్ర పోటీలకు ఎంపిక చేసినట్లు ఎస్‌జిఎఫ్ కార్యదర్శి సిహెచ్ వెంకటరెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు పాఠశాలల పిఇటిలు వర్మ, సునంద, లలిత్‌కుమార్, అప్పలనాయుడు, వినయ్ పాల్గొన్నారు.

అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు



శిల్పారామంలో కళాకారుల నృత్యప్రదర్శనలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : మధురవాడ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సిద్ధేంద్రయోగి నాట్యాలయం వారిచే శాస్త్రీయ, జానపద కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఝానుత, శబ్దం, ప్రణవలయం, మొక్కజొన్న తోటల, నోమి నోమన్నలారా, వదినకు ఒకసారి, గాజుల సప్పుడు తదితర అంశాలను ప్రదర్శించారు. హేతిక, హర్షిక, పల్లవి, అమృత, కీర్తన, యశస్విని, గీతిక, హర్షిత, స్రవంతి, పావని, మౌనిక, మోక్షిత, రాఘవ, కుశాల్, చందు, లలిత్ తదితర కళాకారుల నృత్యాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శిల్పారామం పరిపాలన అధికారి టి. విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక కలిగొట్లస్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చినబజారులోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి ప్రారంభించారు. వైద్యులు టి జగన్నాథరావు, టిజె మోహన్ పాల్గొని రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కెఎస్ఎన్ మూర్తి , కె చంద్రశేఖర్, కెవి భానోజీరావు, కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వరరంజని రికార్డు స్థాయి గేయాలాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : సమయం వృథా కాకుండా పాటలు పాడడం ద్వారా స్వరరంజని కళాకారులు, గాయకులు రికార్డులు సృష్టించారని సంస్థ ప్రధాన కార్యదర్శి కోరుకొండ రంగారావు తెలిపారు. ఆదివారం పౌరగ్రంథాలయంలో స్వరరంజని ఆధ్వర్యంలో 41మంది సినీ గేయ కళాకారులు ఏకధాటిగా విరామం లేకుండా 170 పాటలు పాడడం సంతోషంగా ఉందన్నారు. వీటిని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్సులో స్థానం కోసం పంపనున్నట్లు రంగారావు తెలిపారు. ఇప్పటికే స్వరరంజని లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ వండర్ రికార్డ్స్, మిరాకిల్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు పొందిందని స్వరరంజని ప్రధానకార్యదర్శి కోరుకొండ రంగారావు తెలిపారు.

12వ వార్డులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాలతో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు సూచనల మేరకు వార్డు ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో 12వ వార్డులో ఇదే ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. పెదగదిలి కొండవాలు ప్రాంతంలో ఇంటింటికి వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రచారం చేస్తూ కరపత్రాలను పంచి పెట్టారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు బుడుమూరు గోవిందు, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు, గాడి సత్యం, దువ్వి తాతారావు, ఒమ్మి రాజు పాల్గొన్నారు.

మరమ్మతులపై కెకె.రాజు 'స్పందన'


ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు నిర్వహించిన స్పందనలో ఇచ్చిన అర్జీకి స్పందించి 26o వార్డు శంకరమఠం రోడ్డు మరమ్మతులు చేపట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డు ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై కెకె.రాజు స్పందించి, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు చేపట్టేలా ఆదేశించడంపై స్థానికులు రాజుకు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేటి కిరణ్‌కుమార్ దగ్గరుండి మరమ్మతు పనులను పర్యవేక్షించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

నేరాలు ఘోరాలు

ఉద్యోగాల పేరిట మోసం

బంగారు ఆభరణాలతో ఉడాయించిన వ్యక్తి అరెస్ట్





వివరాలను వెల్లడిస్తున్న ఎసిపి, స్వాధీనం చేసుకున్న నగలు

ప్రజాశక్తి -గాజువాక : ఎయిర్‌పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, బంగారంతో పరారైన వ్యక్తిని గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. సౌత్ ఎసిపి త్రినాధరావు తెలిపిన వివరాలివి. అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, నర్సంపల్లికి చెందిన మజ్జి బుర్రమ్మ ఈ నెల 7న అనకాపల్లి బస్‌స్టాండ్ వద్ద ఉండగా, లంకెలపాలెం వాంబే కాలనీకి చెందిన బండారు రామ్‌చరణ్ కుమార్ ఆమెను పరిచయం చేసుకొని, ఎయిర్‌పోర్ట్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. మాటలు నమ్మిన యర్రమ్మ నిందితునితో కలిసి గాజువాక వరకు ఆటోలో వచ్చింది. ఫొటో అవసరమని చెప్పి, గాజువాక ఆర్‌కె ఆసుపత్రి వద్ద ఫోటో తీసే క్రమంలో, మెడలో బంగారం ఉండకూడదని చెప్పి, మెడలో ఉన్న తొమ్మిదిన్నర తులాల బంగారం తీయించి, దాన్ని పట్టుకుని పరారయ్యాడు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు రామ్‌చరణ్‌కుమార్‌ను అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి తొమ్మిదిన్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై ఇప్పటికే ఇలాంటివి 17 కేసులున్నట్లు ఎసిపి వెల్లడించారు. పోలీసుల సస్పెక్ట్ షీట్‌ను ఓపెన్ చేశామన్నారు.

అదుపు తప్పిన లారీ

డ్రైవర్, క్లీనర్‌లకు తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన ఇనుప ఊచల లారీ

ప్రజాశక్తి- నక్కపల్లి: మండలంలోని ఉద్దండపురం జాతీయరహదారిపై శనివారం అర్ధరాత్రి ఐరన్ లోడ్ లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన గోతిలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్, క్లీనర్ తీవ్రంగా గాయపడ్డారు. విశాఖపట్నం నుండి తుని ఐరన్ లోడ్‌తో వెళ్తున్న లారీ, ఉద్దండపురం వద్దకు వచ్చేసరికి అదుపుతప్పింది. పోలీసులు సహాయక చర్యలు చేపట్టి క్షతగాత్రులను తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో లారీ ఇంజన్ భాగం పూర్తిగా దెబ్బతింది. ఐరన్ ఊచలు కిందకు జారిపడ్డాయి.

వైసిపి సమీక్షా సమావేశం

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వార్డు సచివాలయ కన్వీనర్, గహ సారథులు, పోలింగ్ బూత్ కన్వీనర్లు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై వైసిపి ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో సమన్వయకర్త కెకె.రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, పార్టీ పట్ల అంకితభావం, సేవా దృక్పథం కలిగిన, ప్రజల కోసం పనిచేసే వాళ్లను ఆయా స్థానాల్లో నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చిక్కాల రామారావు, జివిఎంసి డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కంపా హనోక్, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మ రెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, వి.ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, బర్కత్ అలీ, కెవిఎన్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లు, వార్డు ఇన్‌చార్జిలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఇతర నేతలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులకు ఇబ్బందులు తగవు



సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న సభ్యులు

ప్రజాశక్తి -మాధవధార : విశ్రాంత ఉద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఎపి ఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి కె సుధాకర్ ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం మురళీనగర్ వాకర్స్ పార్క్‌లో హిందుస్థాన్ షిప్‌యార్డ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏడవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగాసుధాకర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించేలా యాజమాన్యంపై యూనియన్ నేతలు ఒత్తిడి తేవాలన్నారు. గత నెల 4న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గడువులోగా పెన్షనర్లందరికీ అమలు చేయాలని ఇపిఎఫ్ఓ అధికారులను కోరామన్నారు. ఈ సందర్భంగా ఐదుగురు సీనియర్ విశ్రాంత ఉద్యోగులకు సన్మానించారు. అధ్యక్షులు బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవంలో హిందుస్థాన్ షిప్‌యార్డ్ విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదలకు బట్టల పంపిణీ



బట్టలు పంపిణీ చేస్తున్న జాన్ వెస్లీ

ప్రజాశక్తి -గాజువాక : దువ్వాడ సెక్టార్-1 రాజీవ్‌నగర్ బేతల్ ప్రేయర్ చర్చిలో ఆదివారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ సంబరాల్లో భాగంగా పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్‌వెస్లీ పాల్గొని మాట్లాడుతూ,రాష్ట్రంలోని జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని క్రిస్టియన్ మైనార్టీ వర్గాలకు అనేక పథకాల అమలు చేశారన్నారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు జీవన్ త్రిమూర్తి పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి-సీతమ్మధార: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (అంబేద్కర్ భవన్)నూతన కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షునిగా డాక్టర్ జి.అర్జున, అధ్యక్షునిగా బొడ్డు కల్యాణరావు, ప్రధాన కార్యదర్శిగా జెవి.ప్రభాకర్, కోశాధికారిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా ఇంటి గురుమూర్తి, కె.సాధు, సహాయ కార్యదర్శులుగా పతివాడ రాంబాబు, బి గౌతంబాబు, కార్యవర్గ సభ్యులుగా ఎం.అప్పలకొండ, తాడి కాంతారావు, నీలాపు శ్రీనివాసరావు, బి.పెద్దిరాజు, రాజాన సరస్వతి, దువ్వాడ అచ్చునాయుడు, తిరుకోటి చిరంజీవి, అలమండ ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో ఒకే ప్యానెల్ పోటీపడడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పి.రామారావు ప్రకటించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. నూతన కార్యవర్గాన్ని డాక్టర్ తెన్నేటి జయరాజ్, ప్రొఫెసర్ సి.ప్రజ్ఞ, జంగాలయ్య, డాక్టర్ పిఎమ్. రాజు, మాటూరి శ్రీనివాసరావు, కొప్పుల వెంకటరావు, రెయ్యి వెంకటరమణ, చింతాడ సూర్యం, కె.చిన్నారావు, వి. రాజేంద్రప్రసాద్, ఎస్‌ఆర్.వేమన అభినందించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయాలి



పెందుర్తిలోనూ, జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలోనూ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - పెందుర్తి : ఈనెల 22,23 తేదీల్లో విశాఖలోని అల్లూరి విజ్ఞానకేంద్రంలో నిర్వహించే సిఐటియు విశాఖ జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జగన్ పిలుపునిచ్చారు. ఆదివారం పెందుర్తిలోని యూనియన్ కార్యాలయంలో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై మహాసభల్లో చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందిస్తారని, అధికసంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌తోపాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిలుపుదల చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అమలు, 44 కార్మికచట్టాలను రద్దుచేసి అమల్లోకి తెచ్చిన నాలుగు కార్మిక కోడ్స్ రద్దు ఇతర సమస్యలపై ఐక్యపోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలుకుతున్న రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక, రైతు, ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరారు. సిపిఎం జోన్ కార్యదర్శి రమణి, సిఐటియు నేతలుశంకరరావు, అప్పలనాయుడు, జగన్నాథం, స్వామి పాల్గొన్నారు.

కలెక్టరేట్ : సిఐటియు విశాఖ జిల్లా 12వ మహాసభల వాల్‌పోస్టర్లను జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ కార్మిక సమస్యలపై సిఐటియు నిరంతరం పోరాడు తుందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ముఠా, తోపుడుబళ్లు, ఆటో, భవన నిర్మాణరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేసి, సంక్షేమ బోర్డు ద్వారా ఆదుకోవాలని కోరారు. వివిధ స్కీమ్స్‌లో పనిచేస్తున్న ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం పథకం, విఒఎలు, తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, పర్మినెంట్ చేయాలన్నారు. విశాఖ జిల్లాలో 50 వేల మంది కార్మికుల సభ్యత్వానికి ప్రాతినిధ్యం వహిస్తూ, 400 మంది వివిధ రంగాలు, సంఘాల నేతలుఈ మహాసభలో పాల్గొంటారన్నారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నరసింగరావు, కార్యదర్శి కె. ఉమా మహేశ్వరరావు, ఎం. జగ్గునాయుడు తదితరులు హాజరవుతారాన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.రాజు, టి.నూకరాజు, కె. నరసింగరావు, ఎం. సూరీడు పాల్గొన్నారు.

ఉల్లాసభరితంగా వైజాగ్ మారథాన్

వేలల్లో తరలివచ్చిన ఔత్సాహిక రన్నర్లు

నాలుగు విభాగాల్లో విజేతలకు బహుమతులు



వైజాగ్ మారథాన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

ప్రజాశక్తి- సీతమ్మధార : ప్లాస్టిక్, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాలను వివరిస్తూ నగర ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం సంధ్యా మెరైన్స్ సాగరతీరంలో నిర్వహించిన వైజాగ్ మారథాన్ ఉల్లాసభరిత వాతావరణంగా సాగింది. 21కె, 10కె, 5కె, 3కె నాలుగు విభాగాల్లో నిర్వహించిన మారథాన్‌లో నగరవాసులతో పాటు దేశం నలుమూలల నుంచి వయోభేదం లేకుండా తరలివచ్చిన వేలాదిమంది ఔత్సాహికులు పాల్గొన్నారు. మారథాన్ సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టగా, వాలంటీర్లను, తక్షణ వైద్య సేవల కోసం వైద్యులు, అంబులెన్స్‌లను నిర్వాహకులు అందుబాటులో ఉంచారు. వైజాగ్ రన్నర్స్ సొసైటీ తొలిసారి నిర్వహించిన మారథాన్‌కు భారీ స్పందన రావడంపై సొసైటీ ప్రెసిడెంట్ బాలకృష్ణ రాయ్ హర్షం వెలిబుచ్చారు.

మారథాన్ విజేతలు వీరే

వైజాగ్ మారథాన్ విజేతలుగా 21కె. పురుషుల విభాగంలో రమేష్‌చంద్ర, మహిళల విభాగంలో వడ్డే నవ్య, 10కె పురుషుల విభాగంలో రమేష్, మహిళల విభాగంలో అరుణ శ్రీ విజేతలుగా నిలిచారు విజేతలకు రూ.4 లక్షలకు పైగా నగదు పురస్కారాలను, బహుమతులను నిర్వాహకులు అందజేశారు. కార్యక్రమంలో సంధ్య మెరైన్స్ ఎండీ ఆనంద్, వైజాగ్ రన్నర్స్ సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ రాధిక, జానకిరామ్, రాణా, వివేక్, మాధురి, గాయత్రీ, లీలాప్రసాద్, హర్మీందర్, సతీష్, రాంప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

షిప్‌యార్డు కళాశాల స్వర్ణోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కమిటీ

ప్రజాశక్తి -ములగాడ : వచ్చేనెల 8న నిర్వహించనున్న హిందుస్థాన్ షిప్‌యార్డ్ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవాల ఏర్పాట్లపై ఆదివారం కళాశాల ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. 45 మంది సభ్యుల ఉత్సవ కమిటీ కళాశాల ప్రాంగణాన్ని కలియ తిరిగి ఏర్పాట్లపై పరిశీలించారు. ఈ సందర్భంగా అపెక్స్ కమిటీ ప్రతినిధులు డాక్టర్ ఎస్‌కెఇ. అప్పారావు, డాక్టర్ ఒఆర్ఎం.రావు, డాక్టర్ జిటివి.రమేష్ మాట్లాడుతూ, స్వర్ణోత్సవాల్లో పాల్గొనేందుకు ఇప్పటికే ఈ కాలేజీలో విద్యనభ్యసించి, విభిన్న ప్రాంతాలు, వివిధ దేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఏడువందల మందికి పైగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. సమావేశంలో కరణం అప్పలరాజు పాల్గొన్నారు.

ఘనంగా అన్నమయ్య గీతాంజలి వార్షికోత్సవం

ప్రజాశక్తి- సీతమ్మధార: ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీలో అన్నమయ్య గీతాంజలి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వైభవ దివ్యక్షేత్రం ప్రధానార్చకులు జి శేషాచార్యస్వామి జ్యోతిని వెలిగించి వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ చైర్మన్ మట్టపల్లి హనుమంతరావు, అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ఎంవి రాజశేఖర్, ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్‌వి. సత్యనారాయణ, జి శారద, ఎంఎస్‌ఎల్ శైలజ, ఆర్. శివకుమార్, వి.మౌనిక, ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్ పోటీల్లో
అక్కాతమ్ముళ్ల ప్రతిభ



సాధించిన పతకాలతో కార్తీక, లోహిత్‌రెడ్డి

ప్రజాశక్తి -భీమునిపట్నం : బెంగుళూరులో జరిగిన 60వ జాతీయస్థాయి స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని మూలకుద్దు పంచాయతీ కొత్త మూలకుద్దు గ్రామానికి చెందిన అక్క కార్తీక, తమ్ముడు లోహిత్‌రెడ్డి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. కార్తీక రజత పతకాన్ని సాధించగా, లోహిత్ రెడ్డి ఏకంగా రెండు స్వర్ణం, ఒక రజత పతకాన్ని సాధించాడు. వీరిని పంచాయతీ సర్పంచ్ కొల్లి పార్వతి, వైసిపి యూత్ ప్రెసిడెంట్ కోటిరెడ్డి ఆదివారం అభినందించారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రతిభ కనబరచడం, క్రీడల పట్ల వారిద్దరికీ ఉన్న పట్టుదలకు నిదర్శనమన్నారు. నగరంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో కార్తీక ఆరోతరగతి, లోహిత్‌రెడ్డి రెండో తరగతి చదువుతున్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల అందజేత



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న నక్క లక్ష్మణరావు, సోమేష్

ప్రజాశక్తి -ములగాడ: స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతిని పురస్కరించుకుని టిడిపి పిలుపు మేరకు ప్రతినెలా 8,18,28 తేదీల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఆర్‌కెపురం పెట్రోల్ బంక్ దరి ఎన్‌టిఆర్ విగ్రహానికి విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 30మంది పేద మహిళలకు నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ టిఎన్‌టియుసి నేత కె.అది, మజ్జి సోమేష్, చింతలపూడి సత్తిబాబు, భీమ, 59వ వార్డు ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి శంకర్, వియ్యపు వినయ్, వి మహేష్, తెలుగు యువత నేత ఊరుకుటి.హరి, తోణంగి రాజ్‌కుమార్, ఎం లక్ష్మణరావు, కె.తారక్ పాల్గొన్నారు.

లివింగ్ స్పేస్ షోరూం ప్రారంభం



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకటకుమారి

ప్రజాశక్తి- పిఎం పాలెం: పిఎం.పాలెం క్రికెట్ స్టేడియం ఎదురుగా ఉన్న రోడ్‌లో లివింగ్ స్పేస్ ఫర్నీచర్ షోరూంను ఆదివారం నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, శరవేగంగా పురోగమిస్తున్న విశాఖ నగరంలో పెరుగుతున్న అపార్ట్మెంట్, గేటెడ్ కమ్యూనిటీ కల్చర్‌కు తగ్గట్టుగా అత్యాధునిక ఫర్నిచర్‌ను లివింగ్ స్పేస్ షోరూమ్‌లో ఉంచడం అభినందనీయమని, వినియోగదారుల అభిష్టానికి అనుగుణమైన వెరైటీలను అందుబాటులో ఉంచి వ్యాపారాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. లివింగ్ స్పేస్ షోరూం అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ ట సాధారణ, మధ్యతరగతి, ధనిక ప్రజల అభిరుచికి తగ్గట్టుగా తమ షోరూంలో ఫర్నిచర్ అందుబాటులో ఉంటుందని, ఏపిలో తొలిసారిగి ఇటలీ కుక బ్రాండ్ ఫర్నిచర్ తారకరామ లే అవుట్‌లోని తమ షోరూంలో అందుబాటులో ఉందన్నారు. వైసిపి నాయకులు గొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

వంతెనపై రాకపోకలు పున:ప్రారంభం


జెండా ఊపి వంతెనపై రాకపోకలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ప్రజాశక్తి-వడ్డాది

వడ్డాది వంతెనపై ఎట్టకేలకే రాకపోకలు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆదివారం జెండా ఊపి వంతెనపై రాక పోకలను పున:ప్రారంభించారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరకు రవాణాకు ఇబ్బందులు ఏర్పడిన నేపథ్యంలో ఫ్యాక్టరీ నిధులు రూ.6 లక్షలు వెచ్చి వడ్డాది వంతెనకు యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపట్టారు. వంతెనపై రాకపోకలు పూర్తిగా నిలుపుదల చేసి రాత్రి పగలు జెసిపితో బండరాళ్లు పేర్చారు. గతంలో పేర్చిన బండరాలను తొలగించి కొత్తగా పెద్దరాళ్లను తీసుకొచ్చి వెడల్పు చేసి వంతెన నాలుగు ఖానాల మధ్య రాళ్లను పేర్చారు. దీంతో ఆదివారం నుండి పూర్తిస్థాయిలో రాకపోకలు సాగుతున్నాయి. ఏడు నెలల క్రితం భారీ వర్షాలు కారణంగా వరద ప్రవాహానికి వంతెన నాలుగు ఖానాలు కుంగిపోవడంతో నాడు పూర్తిగా వాహన రాకపోకలు నిలిచిపోయాయి. నాడు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి చిన్న వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చారు. అయితే రెండు నెలల క్రితం వర్షాలకు ఆ ఖానాలకు పేర్చిన రాళ్ల జారి పోవడంతో వాహనాల రాకపోకలు మళ్లీ నిలిచిపోయాయి. దీంతో చెరకు కాటాల నుంచి ఫ్యాక్టరీ చెరకు రవాణాకు ఆటంకం ఏర్పడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం ఎమ్మెల్యే ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఫ్యాక్టరీ నిధులతో వంతెన మరమ్మతులు పూర్తి చేశారు. దీనితో రైతులు, వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ ఎమ్‌డి వి.సన్యాసినాయుడు, సిడిఓ రామం, జెడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపిపి దొండా లలితా నారాయణ మూర్తి, కొల్లిమల్ల అచ్చంనాయుడు పాల్గొన్నారు.


సిఐటియు బహిరంగ సభకు బైక్‌లపై బయలుదేరిన కార్మికులు

సిఐటియు బహిరంగ సభకు తరలివెళ్లిన కార్మికులు

ప్రజాశక్తి-రాంబిల్లి : సిఐటియు జిల్లా 12వ మహాసభ సందర్భంగా ఆదివారం పరవాడలో జరిగిన బహిరంగ సభకు రాంబిల్లి మండలం నుండి ఎన్ఏఓబి కాంట్రాక్ట్ వర్కర్లు, ఆటో, ముఠా కార్మికులు, బిల్డింగ్, కొబ్బరి ఒలుపు, మోటార్ కార్మికులు తరలివెళ్లారు. రాంబిల్లి నుండి పరవాడ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జి.దేముడునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు పోరాడుతుందని చెప్పారు.


వరి పంట కోస్తున్న రైతులు

వర్ష ప్రచారంతో రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట

వాతావరణంలో వచ్చిన మార్పులతో వరి పంటను రక్షించుకునేందుకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఈ నెల 20వ తేదీ తర్వాత వర్షాలు పడతాయన్న ప్రచారంతో రైతుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. ఇప్పటికే పంట ముర పండిపోవడంతో దానిని కోయకపోతే నేల రాలిపోతుందని కొంతమంది రైతులు కోతలు మొదలుపెట్టారు. కోసినవారు అటు ఇటుగా ఆరబెట్టి కుప్పలు పెట్టేస్తున్నారు. మూడు రోజుల నుండి బుచ్చియ్యపేట మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అందరూ ఒకేసారి కోతలు మొదలట్టడంతో కూలీలు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. పక్క గ్రామాల నుండి అదనంగా రవాణాఛార్జీలు ఇచ్చి కూలీలను తీసుకొస్తున్నారు. ఈ ఏడాది మండలంలో 6500 ఎకరాలలో వరి పంట వేశారు. ఇప్పటికీ 2వేల ఎకరాల వరకు వరి కోతలు పూర్తయినట్లు తెలుస్తోంది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు పడతాయన్న ప్రచారం రైతులను ఆందోళనకు గురిచేస్తుంది.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

ప్రజాశక్తి-అనకాపల్లి

యోగాతో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చని హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ గ్లోబల్ గైడ్ దాజి అన్నారు. స్థానిక సత్యనారాయణపురం మామిడి తోటలో ఆదివారం పోలపర్తి భవనం హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీ రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో కో-ఆర్డినేటర్ జి మంగయ్య, కోలపర్తి జయ బాబు నిర్వహణలో ఆత్మీయ సమావేశం జరిగింది. ధ్యానం వల్ల మానసిక శక్తి పుంజుకుంటుందన్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణం


ఉత్సవ మూర్తులను మోస్తున్న ముత్యాల వెంకటేశ్వరరావు దంపతులు, వేదికపై సినీ తారలు వాణీవిశ్వనాథ్ తదితరులు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రముఖ వ్యాపారవేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు, సూర్య కుమారి దంపతులు, వారి కుమారులు రాజేష్, సతీష్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. కల్యాణం సందర్భంగా ఉత్సవమూర్తులను ముత్యాల వెంకటేశ్వరరావు తన తలపై పెట్టుకొని కళ్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, కంకణ ధారణ, అగ్ని ప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మధుపర్క సమర్పణ, మంగళసూత్ర ధారణ వంటి అంశాలు ఘట్టాలతో సహా వివరించారు. శ్రీనివాస కళ్యాణ ఘట్టాలకు అనుగుణంగా వివిధ కళా బృందాలు, అన్నమయ్య సంకీర్తనలు, భక్తి పాటలు వీనుల విందుగా విందుగా సాగాయి. వాణి విశ్వనాథ్, మన్నార్ చోప్రా, సురభి తదితర సినీ తారలు వేదికపైనే కూర్చుని శ్రీవారి కల్యాణాన్ని తిలకించారు. అనకాపల్లి పట్టణం ఒక్కసారిగా గోవింద నామస్మరణతో మార్మోగింది. ఇటువంటి కార్యక్రమం తాము గతంలో ఎన్నడూ చూడలేదని పలువురు ముత్యాల వెంకటేశ్వరరావును అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక


ఆత్మీక కలయికలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని బయ్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2002- 03 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక చౌదరి తోటలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ ఆత్మీయ కలయికలో పూర్వ విద్యార్థులు పైడిరాజు, కొండలరావు, అప్పలనాయుడు, లలిత, జ్యోతి, దేవి, రేఖ, శ్రీను, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికైన కార్యవర్గం సభ్యులు

వాకర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి- చోడవరం

చోడవరం డిగ్రీ కాలేజీ గ్రౌండ్ వాకర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం అనంతగిరి మండలం సరియా జలపాతం వద్ద జరిగింది. చోడవరం నుండి వెళ్లిన వాకర్స్ సభ్యులు పిక్నిక్ అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వాకర్స్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ శకుంతల రావు, అధ్యక్షుడిగా సుంకరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా వి.రమణ, కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, కోశాధికారిగా కె.రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి మిగతా సభ్యులు అభినందనలు తెలిపారు. వాకర్స్ సంక్షేమం కోసం చేపట్టే భవిష్యత్తు ప్రణాళికను రూపొందిస్తామని కార్యకర్గ సభ్యులు తెలిపారు.

'జనరల్ బోగీ' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అతి సామాన్యుల జీవితాలకు ప్రతీకగా జనరల్ బోగీ దీర్ఘ కవితను చెప్పుకోవచ్చునని ప్రముఖ రచయిత, సాహితీ విశ్లేషకులు డాక్టర్ దామెర వెంకట సూర్యారావు అన్నారు. శ్రీఅరుణం శ్రీనివాస్ విరచిత 'జనరల్ బోగీ' కవితా సంపుటి పుస్తక ఆవిష్కరణ ఆదివారం జరిగింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ అపురూపం అని చెప్పుకునే ఆధ్యాత్మికం ఒకవైపు, ఆస్తులు కూడబెట్టే ఆశ్రమాల పోరు మరోవైపు, అద్భుతం అని చెప్పుకునే వారసత్వం ఒకవైపు, అప్పులతో కట్టుకున్న ప్రగల్బాలు మరోవైపు అంటూ దేశ వాస్తవిక ముఖచిత్రాన్ని శ్రీఅరుణం శ్రీనివాస్ కళ్ళ ముందుంచారని శ్లాఘించారు. సమాజ శరీరానికి కవి కన్ను లాంటి వాడు అన్నారు. వైజ్ఞానికంగా ఎంత పురోగమించినా, ఈ అంతర్జాల యుగంలోనూ కవిత్వం తన ప్రాధాన్యతను కోల్పోలేదని చెప్పారు. సమావేశానికి కళావేదిక అధ్యక్షుడు డాక్టర్ నండూరి రామకష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుని శక్తిని, పరిస్థితిని ప్రపంచానికి తెలిసేలా జనరల్ బోగీని శ్రీనివాస్ రచించారన్నారు. సమావేశంలో మెకానికల్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల రిటైర్డ్ అధ్యాపకులు కెఎస్ఎన్.ప్రకాశరావు, తెలుగు ఉపన్యాసకులు డాక్టర్ బి.రజని, కళావేదిక కార్యదర్శి శ్రీమణి, పుస్తక రచయిత శ్రీఅరుణం శ్రీనివాస్ పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దామెర వెంకట సూర్యారావు తదితరులు

పోరాటంతోనే 'హైర్ బస్సు' ఒప్పందం



మాట్లాడుతున్న యూనియన్ గౌరవాధ్యక్షులు తులసీరాం

ప్రజాశక్తి - కలెక్టరేట్

హైర్ బస్ వర్కర్స్ అందరూ ఐక్యంగా ఉండి పోరాడిన ఫలితంగానే హైర్ బస్సు ఓనర్లు దిగివచ్చి అగ్రిమెంట్ చేసుకున్నారని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అన్నారు. ఇదే ఐక్యతను మున్ముందు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆదివారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఏపిఎస్ ఆర్‌టిసి హైర్ బస్సు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) విశాఖ, అనకాపల్లి జిల్లాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనాల కోసం, రక్షణ కోసం నిత్యం పనిచేస్తున్న సిఐటియు విశాఖ జిల్లా మహాసభలు ఈ నెల 22, 23 తేదీలలో అల్లూరి సీతారామరాజు భవనంలో జరుగుతున్నాయని, వీటిని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు వి.తులసీరాం మాట్లాడుతూ ఈ నెల 12న అద్దె బస్సుల యజమానులతో జరిగిన ఒప్పందం ప్రకారం సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ డ్రైవర్లకు ఇప్పుడు ఇస్తున్న నెలవారీ వేతనానికి అదనంగా రూ.3 వేలు కలిపి ఇవ్వడానికి యజమానులు అంగీకరించారని చెప్పారు. ప్రతి నెలా 10వ తేదీలోగా జీతాలు ఇవ్వడానికి అంగీకారం కుదిరిందన్నారు. ప్రతి అద్దె బస్సు డ్రైవర్‌కు ప్రతి సంక్రాంతికి రూ.4 వేలు బోనస్ చెల్లించడానికి అంగీకరించారని తెలిపారు. నైట్ హాల్ట్ బస్సు డ్రైవర్‌కు రూ.100 ఇవ్వడానికి అంగీకరించారన్నారు. ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి జిల్లా వ్యాప్తంగా వర్తించే విధంగా బస్సు పాసులు ఇవ్వడానికి ప్రయత్నిస్తామని యజమానులు అంగీకరించారని తెలిపారు. సమావేశంలో సిఐటియు నాయకులు వి.కృష్ణారావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు కెజెఎ.రావు (శివ), ప్రధాన కార్యదర్శి సిహెచ్.కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఫొటోతో భూ పాస్ పుస్తకాలు రాజ్యాంగ విరుద్ధం

ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న

ప్రజాశక్తి - దేవరాపల్లి

వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకం పేరుతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఫొటోతో భూమి పాస్ పుస్తకాలు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూముల సమగ్ర రీ సర్వే చేపట్టడం అభినందనీయమన్నారు. అనేక సంవత్సరాల నుండి దళితులు, గిరిజనులు, పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు మంజూరు చేసి, వాటికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తే ముఖ్యమంత్రి ఫొటో వేసుకోవడంలో అర్థం ఉందని తెలిపారు. అలా కాకుండా తాతలు, తండ్రులనుండి వారసత్వంగా వస్తున్న, కొనుగోలు చేసుకున్న జిరాయితీ (ప్రైవేటు) భూములకు ముఖ్యమంత్రి ఫొటోతో పాస్ పుస్తకాలు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. దీనిపై ఎవరైనా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు. దేశంలో ఎంతోమంది పాలకులు మారినా ప్రైవేటు భూములకు పాస్ పుస్తకాలు ఇచ్చినప్పుడు వాటిపై ముఖ్యమంత్రుల ఫొటోలు వేసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. వెంటనే ప్రైవేటు భూముల పట్టాదారు పాస్ పుస్తకాలపై ముఖ్యమంత్రి ఫొటోను తొలగించాలని డిమాండ్ చేశారు.


ఆందోళనలో పాల్గొన్న నేవీ నిర్వాసితులు

నేవీ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించాలి

ప్రజాశక్తి- రాంబిల్లి

తమ సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పరిష్కరించాలని ఎన్ఎఓబి నిర్వాసితులు డిమాండ్ చేశారు. నేవీ మెయిన్ గేట్ ముందు ఎనిమిది గ్రామాల నేవీ నిర్వాసితులు చేస్తున్న ఆందోళన ఆదివారం నాటికి 48వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నిర్వాసిత జెఏసి నాయకులు మాట్లాడుతూ భూములు, చేపలు వేట సాగించే శారద, వరాహ నదులు తీసుకొని తమకు జీవించడానికి మార్గం చూపించకపోవడం బాధాకరమన్నారు. ఒకపక్క నేవీ గేట్లు బంధించి, మరో వైపు జెట్టీ కట్టకపోతే నిర్వాసిత మత్స్యకారులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు నిర్వాసితుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నిర్వాసితులు పాల్గొన్నారు.

వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రచారం

ప్రజాశక్తి- మునగపాక రూరల్ : వైసీపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని టిడిపి నాయకులు సూచించారు. స్థానిక ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో తెలుగుదేశం పార్టీ మండల విస్తృత సమావేశం ఆదివారం జరిగింది. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి ప్రోగ్రాం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జులు, బూత్ ఇన్‌ఛార్జులు సమన్వయంతో ముందుకు పోవాలని సమావేశంలో తీర్మానించారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి మొల్లేటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దాడి ముసలి నాయుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి శ్రీనివాసరావు, తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి కడియం అనురాధ, టిడిపి నాయకులు మొల్లి వెంకినాయుడు, బొడ్డేడ మహేష్, ఆడారి జగన్నాధరావు, కాండ్రేగుల పరదేశి నాయుడు, నూక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు దాలివలసలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని దాలివలస గ్రామంలో ఈ నెల 19న సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కాండ్రేగుల శశిదేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుతో పాటు మండల శాఖ అధికారులు పాల్గొంటారని, ఉదయం 7 గంటలకు ఈ కార్యక్రమం కానుందని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో ఆదివారం శ్రీరామ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సంఘ అధ్యక్షులు పైల గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎముకల వైద్యనిపులు డాక్టర్ సింహాచలం నాయుడు, ఫిజియోథెరపీ నిపుణులు డాక్టర్ మురళి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టిడిపి మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు, సింగన్నదొరపాలెం సర్పంచి వెలగ పైడినాయుడు, టిడిపి నాయకులు బండారు నరసింహనాయుడు వైద్య శిబిరాన్ని సందర్శించారు.


వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులు

జనసేన కార్యాలయం ప్రారంభం


మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి రాజు

ప్రజాశక్తి- చోడవరం : చోడవరం మెయిన్ రోడ్‌లో జనసేన నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ రానున్న రోజులు జనసేన పార్టీకి అనుకూలంగా ఉంటాయని జోస్యం చెప్పారు. టిడిపి, వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని, పవన్ కళ్యాణ్ నిబద్ధత నిజాయితీకి ప్రజల త్వరలో పట్టం కట్టనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు సుందరపు విజయ్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

జగన్ అరాచక పాలనతో రాష్ట్రంలో మారణకాండ

టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనతో రాష్ట్రం మారణకాండగా మారిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆరోపించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఆదివారం 84వ వార్డు ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబుతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ తన ఎమ్మెల్యేలతో రౌడీయిజాన్ని ప్రోత్సహించి రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారన్నారు. మాచర్ల నియోజకవర్గంలో టిడిపి ఇన్‌ఛార్జి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కరపత్రాలు పంచుతుండగా వైసిపి మూకలు చెలరేగి దాడి చేయడం అమానుషమని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయాన్ని, బ్రహ్మారెడ్డి ఇంటిని పెట్రోల్‌తో తగలబెట్టినా, రెండు కార్లు, 10 ద్విచక్ర వాహనాలను దగ్ధం చేసినా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వైసిపి పాలనకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

22న విద్య, ఉపాధి రంగాలపై సదస్సు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : విద్యా, ఉపాధి రంగాల సమస్యలపై ఈ నెల 22న ఉదయం 10.30 గంటలకు పిడిఎస్ఓ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఉత్తరాంధ్ర విద్యార్థుల సదస్సు జరగనుందని సంఘం రాష్ట్ర నాయకులు ఎల్.ఖాన్ కోరారు. ఈ మేరకు ఎవిఎన్ కాలేజీ వద్ద పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా సంస్కరణల పేరుతో చేపడుతున్న విధానాలు ప్రభుత్వ విద్యను కుదేలు చేసి, కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టే వైపుగా ఉన్నాయన్నారు. అందువల్ల విద్యార్థులకు జరిగే మేలు లేదన్నారు. 90 వేల రైల్వే ఉద్యోగాలకు 2 కోట్ల 50 లక్షలకు పైబడి అభ్యర్థులు పోటీపడటం వంటి ఘటనలు దేశంలో నిరుద్యోగం ఎంత భయానక స్థాయిలో ఉందో తెలియజేస్తున్నాయన్నారు. సంఘం నాయకులు వి.లక్ష్మి, ఎం.మోహన్, ఎం.లలిత, జగదీష్, చైతన్య పాల్గొన్నారు.

'వైసిపి నేతల వైఖరితో వాహనదారులకు ఇబ్బందులు'

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : వైసిపి నేతల హడావుడి, వైఖరితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని టిడిపి వడ్డాది గ్రామ అధ్యక్షుడు దొండా నరేష్ ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గోవాడ సుగర్ ఫ్యాక్టరీ నిధులతో పెద్దేరు వంతెన తాత్కాలిక మరమ్మతులు పూర్తయినప్పటికీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వచ్చి ప్రారంభిస్తారన్న పేరుతో ఆదివారం ఉదయం నుండి వాహనాల రాకపోకలు నిలిపివేయడం సమంజసం కాదన్నారు. ఆదివారం పూట వడ్డాదిలో వారపు సంత ఉన్న సంగతి వైసిపి నేతలకు తెలియదా? అని ప్రశ్నించారు. ఈ తాత్కాలిక మరమ్మతులేవో రెండు మూడు నెలల ముందే పూర్తి చేసి ఉండాల్సిందని, వైసిపి ప్రభుత్వం వైఫల్యం కారణంగానే విద్యార్థులు, వ్యాపారులు, వృద్ధులు, వికలాంగులు వంతెన ఇవతల నుండి అవతలకు వెళ్లేందుకు ఇన్నాళ్లు ఇబ్బంది పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కూడా గోవాడ సుగర్ ఫ్యాక్టరీ చెరకు రవాణా కోసం ఫ్యాక్టరీ నిధులతో ఈ తాత్కాలిక మరమ్మతులు చేపట్టిందని తెలిపారు.

పైపులైన్‌కు మరమ్మతులు చేయకుంటే ఆందోళన

ప్రజాశక్తి-అనకాపల్లి : పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం వద్ద పూల్ బాగ్ నుంచి శారద బ్రిడ్జి వద్ద ఉన్న పరశురాం కాలనీకి వెళ్లే ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా కాలనీవాసులకు మంచినీరు చేరలేదని, తక్షణమే మరమ్మతులు చేయకుంటే ఆందోళన చేస్తామని సిపిఐ, కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం పైప్‌లైన్ లీకేజీలను వారు పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ 15 రోజులుగా ప్రధాన పైప్‌లైన్ లీకేజీ అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. దీనిపై జీవీఎంసీ మంచి నీటి విభాగం అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆ పార్టీల నాయకులు తుట్ట రమణ, చిన్ని శ్రీను, ఉప్పలి నూక అప్పారావు, వెంకటేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు బియ్యం, రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టారు ఆధ్వర్యంలో ఆదివారం 150 మంది వృద్ధులు, వికలాంగులకు బియ్యం, రగ్గులు పంపిణీ చేశారు. తుమ్మపాల చిన్నబాబు కాలనీ తిలక్ మార్గంలో ఉన్న గ్రీన్ క్లబ్ కార్యాలయంలో కశింకోట ఎస్సై జక్కుల నాగేశ్వరరావు సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ, ఆర్టీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


రగ్గులు, బియ్యం అందజేస్తున్న దృశ్యం


కరపత్రాన్ని విడుదల చేస్తున్న నందీశ్వర నాట్యమండలి ప్రతినిధులు

25న రంగ స్థల దర్శకులు సాంబశివరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-మునగపాక రూరల్

రంగస్థల దర్శకులు, ఉపాధ్యాయులు కీర్తిశేషులు సాంబశివరావు మాస్టారు ఏడవ సంస్మరణ సభ ఈనెల 25న ఆదివారం సాయంత్రం నందీశ్వర కళా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు నందీశ్వర నాట్యమండలి, మాస్టారు అభిమానులు తెలియజేశారు. స్థానిక నందీశ్వర కళా ప్రాంగణంలో ఆదివారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్మరణ సభ అనంతరం అదే రోజు రాత్రి 7.30 గంటలకు కరీంనగర్ చైతన్య కళాభారతి వారిచే "చీకటి పువ్వు" అనే నాటిక ప్రదర్శింపబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కళాకారులు, కళాభిమానులు, మాస్టారు శిష్య బృందం తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగస్థల దర్శకులు దాడి ముసలి నాయుడు, స్థానిక నాయకులు మళ్ల సంజీవరావు, టెక్కలి కొండలరావు, మళ్ల కృష్ణ, టెక్కలి సూరప్పారావు, సూరిశెట్టి శ్రీను, కేపీవీ సన్యాసి నాయుడు, బూడిద శ్రీను, పూసర్ల సత్యనారాయణ, దొడ్డి వెంకట సూరప్పారావు, బొడ్డేటి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

'మిస్డ్ కాల్' కార్యక్రమం వేగవంతం

ప్రజాశక్తి- అనకాపల్లి

మిస్డ్ కాల్ ద్వారా ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం జూమ్ మీటింగు ద్వారా టిడిపి శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనను ప్రజలకు వివరించాలన్నారు. వైసిపి గుండా పాలనకు మాచర్ల ఘటన ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు పార్టీ అభివృద్ధి కోసం కొన్ని సూచనలు చేసినట్లు పీలా తెలిపారు.

గంజిపేటలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని లంకెలపాలెం, గంజిపేట గ్రామంలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జివిఎంసి కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. మంచినీరు, వీధిలైట్లు సమస్య తీర్చాలని, నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళలకు భద్రత కల్పించాలని, కరెంటు ఛార్జీలు తగ్గించాలని, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో గంజిపేట నాయకులు బి.రమణ, గంజి అప్పలరాజు, గంజి రాజు, తురసాల శ్రీనివాసరావు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


మహిళకు కరపత్రం ఇస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

పర్యాటక రంగం అభివృద్ధికి కృషి

పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: పర్యాటక రంగాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు ఎనలేని కృషి చేస్తుందని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా పేర్కొన్నారు. ఆమె ఆదివారం అల్లూరి జిల్లా లంబసింగిలో ఓ రిసార్ట్స్‌ను ప్రారంభించేందుకు వెళుతున్న సందర్భంగా స్థానిక రాయల్ రిసార్ట్స్‌లో విడిది చేసి విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని, దీనిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంత గానో కృషి చేస్తుంన్నారు. ముఖ్యమంత్రి తీసుకుంటున్న నిర్ణయాలతో పర్యాటక రంగం రాష్ట్రంలో అభివృద్ధి చెంది మూడవ స్థానంలో నిలిచిందని ఆమె అన్నారు. పబ్లిక్, ప్రైవేట్ పార్ట్నర్షిప్ ప్రాతిపదికన పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నెల రోజులు పాటు జగనన్న సాంస్కృతిక సంబరాలు, యూత్ ఫెస్టివల్‌లో భాగంగా యువతలో దాగిన కళారంగాన్ని వెలికి తీస్తున్నామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం, సుందర దృశ్యాలను తిలకించేందుకు పర్యాటకులకు వీలు కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు ప్రజలు కోవిడ్ కారణంగా ఇంటికి



వినతిపత్రం అందజేస్తున్న జెడ్‌పిటిసి

పరిమితమయ్యారని, ప్రస్తుతం ఆస్వాదించేందుకు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్న క్రమంలో పర్యటక రంగాన్ని ఎన్నో విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్ర ఊటి లంబసింగి పరిసర ప్రాంతాల్లో అనేక వాటర్ ఫాల్స్, బోట్ షికార్ ప్రదేశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి చేసి, పర్యాటకులకు అనుకూలంగా ఉండే విధంగా రిసార్ట్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. గొలుగొండ మండలంలో అల్లూరి సీతారామరాజు పార్కు, పుణ్యక్షేత్రమైన ధారమఠం ప్రదేశాన్ని తీర్చి దిద్దుతామన్నారు.

దారమఠంను అభివృద్ధి చేయాలి
జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు

గొలుగొండ:దారమఠం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె.రోజాకు గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు వినతిపత్రం అందజేశారు. ఆదివారం లంబసింగి పర్యటనలో భాగంగా నర్సీపట్నం రాయల్ రిసార్ట్స్‌లో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. గొలుగొండ మండలంలో సహజ వనరుగా ఉన్న దారమఠం పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు, అదే విధంగా శివాలయంనకు పార్కుని, నాతవరం, గొలుగొండ మండలాలను కలిపే రహదారిని ఆనుకుని ఉన్న తాండవ నదీ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించాలని కోరారు.



ఊరేగిస్తున్న పురోహితులు

ఘనంగా వెంకన్న ఊరేగింపు

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవములలో భాగంగా మూడోరోజు ఆదివారం తిరు వీధి సేవా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, భాగవతం గోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో ఆలయంలో నిత్య పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని హంస వాహనంలోనూ, గోదాదేవి అమ్మవారిని చిన్న పల్లకిలోనూ గ్రామంలో తిరు వీధి సేవ నిర్వహించారు. పలువురు భక్తులు దర్శించుకున్నారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది నవీన్ మహేష్, టిటిడి విజిలెన్స్ సిబ్బంది ఓఎమ్ సురేష్, గ్రామస్తులు యు.వి శ్రీనివాసరావు, నున్న సుభాష్, సిద్దాబత్తుల కృష్ణ, మీగడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

టిడిపి నేతల ఆరోపణలు అవాస్తవం

వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ

ప్రజాశక్తి-గొలుగొండ:తనపై టిడిపి నాయకులు చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని గొలుగొండ వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ (బాబ్జి) అన్నారు. మండలంలోని చోద్యం గ్రామంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా



మాట్లాడుతున్న వైస్ ఎంపిపి సుర్ల

ఆదినారాయణ మాట్లాడుతూ, తనకు సొంత ఇల్లు ఉండగా జగనన్న కాలనీలో ఇల్లు పొందాలని టిడిపి నాయకులు చేసిన ఆరోపణలో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తన తల్లికి ఇద్దరు కుమారులని, ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇల్లుని తన తల్లి కట్టించిందని ఆయన తెలిపారు. తనకి గతంలో ఇందిరమ్మ గృహాలలో ఇల్లు వచ్చినట్లుగా టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారని, దానిని నిరూపిస్తే గ్రామాన్ని విడిచి వెళ్లిపోతానని ఆయన ఛాలెంజ్ చేశారు. తనపై ఆరోపణలు చేసిన మాజీ సర్పంచ్ ఆదపురెడ్డి ప్రభాకర్ అదే ఇందిరమ్మ గృహాలలో 30 ఎకరాల భూమి కలిగిన తన అక్క పేరున ఇల్లు పెట్టించి బిల్లు మార్చుకున్నాడని ఆరోపించారు. మాజీ ఎంపిటీసీ నాతిరెడ్డి అప్పలనాయుడు వైసిపి పార్టీ తరపున ఎంపిటీసీగా గెలిచి గత ఎన్నికల ముందు టిడిపి పార్టీలోకి వెళ్ళాడన్నారు. అక్కడ టిడిపి నాయకులు పట్టించుకోకపోతే తమ పార్టీలోకి వస్తామని వారం రోజుల క్రితం మండల స్థాయిలో రాయబారాలు నడిపాడని, తాము వ్యతిరేకించడంతో తమపై లేనిపోని ఆరోపణలు పేరిట బురదజల్లుతున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పాతలు సత్యనారాయణ , పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎస్సై

క్రీడలతో యువతకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం, శ్రీ వేమ ఎన్జీవో (వేములపూడి) ఆధ్వర్యంలో పట్టణంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ స్థానిక ఎస్సై ధనుంజరాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, క్రీడలతో యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ప్రతి ఒక్కరూ హార్డ్ వర్క్‌ను నమ్ముకోవాలని తెలిపారు. శ్రీ వేమ ఎన్జీవో సెక్రటరీ బొలెం శివ మాట్లాడుతూ, ఈ పోటీలు మూడు రోజులపాటు జరుగుతాయని, వీటిలో కబడ్డీ, కోకో,వాలీబాల్, రన్నింగ్, షాట్ పుట్, క్యారం బోర్డ్, చెస్ వంటి క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ పోటీలో పాల్గొన్న వారికి కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ సాయి, వెలగ జగన్నాథ్, మాకిరెడ్డి రవి, శ్రీను, డిడియు జీవీకే సిబ్బంది లక్ష్మీనారాయణ, హరి ,తదితరులు పాల్గొన్నారు.

రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండల కేంద్రంలో జనసేన నేత గెడ్డం బుజ్జి జన్మదిన వేడుకలను ఆదివారం జన సైనికులు ఘనంగా నిర్వహించారు. స్థానిక సిహెచ్‌సి లో రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. బర్త్ డే కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తోట అప్పారావు, ఎ.అనిల్ , ఎస్.సుబ్బు, పాము గణేష్, సుమంత్, వెంకీ, రాజు, దుర్గానాథ్, టి గణేష్ పాల్గొన్నారు.



రొట్టెలు పంపిణీ చేస్తున్న జన సైనికులు

యువకుడిపై పోక్సో కేసు

ప్రజాశక్తి-కొత్తకోట:మైనర్ బాలికను గర్భవతి చేసి పెళ్లికి నిరాకరించిన యువకుని పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు కొత్తకోట ఎస్సై విభూషణరావు తెలిపారు. బాధిత యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధి దొండపూడి గ్రామ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న పులగజ్జెల శ్రీను (22) ఐటిఐ చేసి గత కొన్నా ళ్ళు పాటు దుబాయిలో ప్రయివేట్ పనులు చేసి గ్రామానికి వచ్చాడు. అదే గ్రామ ఎస్సీ కాలనీలో శ్రీను ఇంటి ఎదురుగా ఒకే సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక తల్లి మరో దేశం కూలీ పనులు నిమిత్తం వెళ్లగా బంధువుల ఇంటి వద్ద ఉంటూ ఇంటర్ చదువు తూ ఉండేది. ఆమెకు మాయ మాటలు చెప్పి బాలికను శ్రీను లోబర్చు కున్నాడు. ఏడాది కాలంగా ప్రేమ వ్యవహారం నడిపించాడు. ఇద్దరు ఇష్టపడి ఒకటి అయ్యారు. అప్పట్లో పెళ్లి చేసుకోవాలని బాలిక కోరగా నువ్వు మైనర్ అంటూ సర్ది చెబుతూ వచ్చాడు. ఈ నేపథ్యంలో బాలిక పై లైంగికంగా లోచరుకున్నాడు. దీంతో బాలిక ప్రస్తుతం సుమారు ఎనిమిది నెలల గర్భిణీ అయ్యింది. ప్రస్తుతం బాలిక మేజర్ కావడంతో పెళ్లి చేసుకోవాలని మరలా కోరడంతో యువకుడు శ్రీను మొహం చాటయడం మొదలు పెట్టాడు. బాలిక గ్రామ పెద్దలను ఆశ్రయించి యువకున్ని నీల దీయగా తన మేన మామ కూతుర్ని పెళ్లి చేసుకుంటానని తెగేసి చెప్పాడు. దీంతో కొత్తకోట పోలీస్‌లకు శనివారం రాత్రి బంధువుల సాయంతో ఫిర్యాదు చేసింది. దీనిపై అనకాపల్లి డిఎస్‌పి సునీల్ శనివారం రాత్రి విచారణ చేపట్టారు. యువకుడు శ్రీనుకు పలు విధాలుగా కౌన్సిలింగ్ చేసి సర్ది చెప్పారు. శ్రీను వినక పోవడంతో ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం యువకున్ని చోడవరం కోర్టుకు తరలించారు.

ఇదిలా ఉండగా తనకు శ్రీనుతో వివాహం జరిగేలా ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు సహకరించాలని బాలిక కోరింది. యువకుడు తనను కాదని అతని మేన మామ కూతుర్ని పెళ్లి చేసుకోవాలన్న ప్రయత్నంలో తల్లి, మేన మామ అన్నయ్య, అమ్మమ్మ తదితరుల పాత్ర ఉందని స్పష్టం చేసింది. తనను మోసం చేయడానికి సహకరించిన వారిపై కూడా కేసు నమోదు చేసి అదుపు లోకి తీసుకోవాలని డిమాండ్ చేసింది. పెళ్లి చేసుకుంటే తక్షణమే కేసు ఉప సంహరించు కుంటానని పేర్కొంది.



పుస్తకాలు చూపుతున్న గ్రంథాలయాధికారి

గ్రంథాలయానికి కొత్త పుస్తకాలు

ప్రజాశక్తి -కోటవురట్ల :స్థానిక శాఖ గ్రంథాలయానికి 762 పుస్తకాలు వచ్చినట్లు శాఖ గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు తెలిపారు. జిల్లా గ్రంథాలయ శాఖ నుంచి వచ్చిన ఈ పుస్తకాల్లో వీటిలో పాములవాక గ్రామీణ గ్రంథాలయానికి 566 పుస్తకాలు పంపించనున్నామన్నారు. కథలు, సైన్స్, డిక్షనరీ, రామాయణం, భాగవతం, పలు నవలలు, తదితర పుస్తకాలు వచ్చాయన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి సత్యనారాయణ

21న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మాకవరపాలెం:ఈనెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసే రక్తదాన శిబిరం పోస్టర్‌ను ఎంపీపీ సత్యనారాయణ ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. 21న ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శిబిరానికి భారీ స్థాయిలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వాసు, వైస్ ఎంపీపీలు లక్ష్మీ రాజారావు, సీనియర్ నాయకులు పెట్ల భద్రాచలం, మూకల బాలకృష్ణ పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు

రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని కె.నాయుడు పాలెం గ్రామంలో ప్రముఖ వైద్యులు తమరాన నాయుడుబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గాజువాక ఆర్‌కె హాస్పటల్ ఎండి వి.కృష్ణమూర్తి, వైద్యులు అర్జున్, అరుణ, జయలక్ష్మీలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 100 మందికి ఈసిజి పరీక్షలు చేశారు. రోగులకు బిపి, సుగర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నాయుడుబాబు మాట్లాడుతూ, తమ పిల్లల పుట్టిన రోజును పురస్కరించుకొని సొంత గ్రామమైన నాయుడుపాలెంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపాలెం, అంట్లపాలెం గ్రామాలకు చెందిన 220 మంది రోగులు పాల్గొన్నారు.



మంటలు ఆర్పుతున్న రైతులు

విద్యుత్ వైర్ల నుంచి మంటలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని పాకలపాడు గ్రామంలో విద్యుత్ సరఫరా వైర్లు కిందికి వేలాడుతుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గ్రామంలో ఎక్కువ శాతం వ్యవసాయ దారులు ఉన్నారు. వీరు వ్యవసాయ క్షేత్రాల నుండి పాడి పశువులకు వరి గడ్డి వంటివి రవాణా చేసేందుకు వాహనాలపై వెళుతుంటారు. ఈ క్రమంలో గ్రామంలో వేలాడుతున్న విద్యుత్ సరఫరా వైర్లు తగిలి ఆదివారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. ఇలా మంటలు చెలరేగడం ఇది రెండోసారి. అయినప్పటికీ విద్యుత్ అధికారులు స్పందించడం లేదు. ఇప్పటికే గ్రామంలో పలువురు రైతులు ఈ సమస్యను పలు సార్లు ఎలక్ట్రికల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా స్పందించ లేదు. దీంతో, ప్రతిసారి గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

గతంలో ఈ మంటలు చెలరేగడంతో గ్రామ ప్రజలు పరుగులు తీశారు. జనావాసాల మధ్య ఇటువంటి ఘటనలు జరగడంతో భయాందోళన చెందుతున్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ పాఠశాల సమీపంలో మంటలు చెలరేగాయి. సెలవు కావడంతో విద్యార్థులు ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.



కలిసిన పూర్వ విద్యార్థులు

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలోని రాచపల్లి కామేశ్వరం గుడి వద్ద పూర్వ విద్యార్థులు కలుసుకుని సందడి చేశారు. మాకవరపాలెం హైస్కూల్లో 1992 బ్యాచ్ చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం కామేశ్వరమ్మ గుడి వద్ద కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి నాయకులు

రాష్ట్రంలో అరాచక పాలన

- ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి పోస్టర్‌ను టిడిపి మండల జనరల్ సెక్రటరీ అల్లు నర్సింహమూర్తి ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏ వర్గం ప్రజలు కూడా జగన్మోహన్ రెడ్డి పాలనలో సంతోషంగా లేరని, ప్రతి ఒక్కరూ ఇదేం ఖర్మ అంటూ బాధపడుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనను ప్రజల ముందుకు తీసుకు వెళ్ళడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టి, ఇంటింటికి ప్రభుత్వ వైఫల్యాలను తెలియ పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రామారావు, బూత్ కన్వీనర్ భాస్కర్, అప్పలరాజు మాస్టరు, టీడీపి జనరల్ సెక్రటరీ మోహన్, చొప్ప ఏడుకొండలు, పి.కనకరావు, యువ నాయకులు కె.నాని, హరి, శివ, సతీష్, అప్పలరాజు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణపై పోరాటం

సిఐటియు గాజువాక డివిజన్ మహాసభలో తీర్మానం

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యలు వేగవంతమయ్యాయని, కార్మికులంతా సంఘటితమై వాటిని అడ్డుకుని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేలా ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం అక్కిరెడ్డిపాలెంలో జరిగిన గాజువాక డివిజన్ సిఐటియు తొమ్మిదో మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణపై రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి మౌనంగా ఉండడాన్ని తప్పుబట్టారు.ప్రభుత్వరంగంలోనే పరిశ్రమలు ఉంటేనే కార్మికుల ప్రయోజనాలు పరిరక్షించబడతాయని, తద్వారా వారి కొనుగోలు శక్తిపెరుగుతుందన్నారు. గాజువాక ఆటోనగర్‌లోని పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల నిజవేతనాలు గణనీయంగా పడిపోయాయన్నారు. గాజువాకలో అనేక పరిశ్రమలున్నాయని, అయితే వాటిల్లో కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల కార్మికుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగకపోవడంతో అప్పులు చేసి జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలకు అనుగుణంగా భవిష్యత్ పోరాటాలను చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జగ్గునాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను వివరించి, సిఐటియు ఆధ్వర్యాన భవిష్యత్ పోరాటాల ఆవశ్యకతను వివరించారు. ఇప్పటివరకు సిఐటియు చేసిన పోరాటాలను, విజయాలను గుర్తు చేశారు.



మహాసభలో పాల్గొన్న సిఐటియు నేతలు

మహాసభలో తీర్మానాలు

మహాసభలో కనీస వేతనం అమలు చేయాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ చర్యలు నిలుపుదల చేయాలని తీర్మానించారు. భవిష్యత్తులో కార్మికులంతా సంఘటితమై ప్రజా, కార్మిక సమస్యలపై ఐక్యపోరాటాలు చేయాలని నిర్ణయించారు.

సిఐటియు గాజువాక జోన్ కమిటీ నూతన కార్యవర్గం

సిఐటియు గాజువాక జోన్ 9వ మహాసభల్లో మూడేళ్ల తర్వాత యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



గాజువాక జోన్ అధ్యక్ష, కార్యదర్శులు

గౌరవాధ్యక్షులుగా ఎం.రాంబాబు, అధ్యక్షులుగా డి. రమణ, కార్యదర్శిగా ఎ.లోకేష్, కోశాధికారిగా ఆర్.నాగేష్‌తోపాటు సభ్యులుగా బి.శ్రీను, జి. అప్పారావు, వై.చిన్నారావు, కె.తాతారావు, ఎస్. జగన్నాధరావు, ఎం. విజయరావు, కె. నాగేశ్వరరావు, ఎన్. రాజేంద్రప్రసాద్, కె. కిరీటం, శ్యామల, రాజులతో సహా 16మందిని ఎన్నుకున్నారు.

'ఇంటరాక్ట్ క్లబ్ అభ్యాస్' విజయవంతం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రోటరీ డిస్ట్రిక్ట్ 3020 ఆధ్వర్యంలో ఆదివారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఇంటరాక్ట్ క్లబ్ కాన్ఫరెన్స్ అభ్యాస విజయవంతమైంది. రోటరీ క్లబ్ విశాఖపట్నం ప్రెసిడెంట్ మధు బొర్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాన్ఫరెన్స్ చైర్ మోదాంబికా దేవి మాట్లాడుతూ ఇంటరాక్ట్ క్లబ్ ద్వారా స్కూల్, వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ సహకారంతో వంద కమ్యూనిటీ క్లబ్స్ ప్రమోట్ చేయడం జరిగిందన్నారు. ఈ క్లబ్స్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కాన్ఫరెన్స్ అతిథి రోటరాక్ట్, ఇంటరాక్ట్ కౌన్సెలర్ ఎంవి.ప్రసాదరావు మాట్లాడుతూ పిల్లలలో విజ్ఞానం, నాయకత్వం పెంపొందించేందుకు ఈ కార్యక్రమంతో ఎంతో మేలు జరుగుతుందన్నారు. రోటరీ వీరికి అన్ని విధాలా సహకారం అందిస్తోందని తెలిపారు. ఇంటరాక్ట్ ప్రెసిడెంట్ ఉజ్వల్ డెనిత్ పిల్లలలో సేవా భావం పెంచడానికి ఈ క్లబ్ ఉపయోగపడుతుందని అన్నారు. డిజిఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని చెబుతూ పిల్లలు తీసుకోవలసిన ఆహారం, నిద్ర, వ్యాయామం గురించి తెలియజేశారు. ఆట పాటల ద్వారా నేర్చుకోవడం ఎలాగో కెవి.రత్నం చెప్పారు. పిల్లలకు క్విజ్ నిర్వహించారు. రమా విద్యాసాగర్ ఆర్ట్ ఆఫ్ లెర్నింగ్, నాయకత్వ లక్షణాలను ఆక్టివిటీస్ ద్వారా పిల్లలతో చేయించారు. ఈ కాన్ఫరెన్స్‌లో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. కొంత మంది పిల్లలు క్విక్ స్కెచ్, పేపర్ క్రాఫ్ట్‌తో చేసిన అంశాలను, సైన్సు మేజిక్‌లను ప్రదర్శించారు. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్, కిడ్స్ క్రియేట్ స్కూల్, విజయనగరానికి చెందిన నర్తనసాల ఇంటరాక్ట్ క్లబ్‌ల నుంచి 600 మంది పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమంలో రొటేరియన్స్ తిమ్మయ్య గాంధీ, జగపతిరాజు, జగన్, వినయ్ గాంధీ పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న వక్త

జగన్ పాలనలో మైనార్టీలకు రక్షణ కరువు

ప్రజాశక్తి-కలెక్టరేట్:జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.నజీర్ ఆరోపించారు. జాతీయ మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మైనారిటీ విభాగాల నాయకుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ పాలనలో మైనార్టీల మాన, ప్రాణాలకు ముప్పు ఎక్కువ అయిందన్నారు. మైనార్టీలను ఉచకోత కోస్తున్నారని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో క్రైస్తవులపై వైసిపి నేతల దాడులను, బైబిల్ దగ్ధం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వైసిపి మైనారిటీ నేతలు ఆ పార్టీకి కట్టు బానిసలు వంటి వారిని విమర్శించారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు ఉరుకూటి డేవిడ్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు అబ్దుల్ చిన్న రెహమాన్, జప్రుల, షేక్ బాబ్జీ, మహమ్మద్ గౌస్, జాన్, అంటోని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అనన్య ఆధ్వర్యాన ఉచిత కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : ఎండాడ రామాలయం వద్ద ఆదివారం అనన్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన 'ఉచిత కార్డియాక్ స్క్రీనింగ్ క్యాంప్' ఏర్పాటు చేశారు. ఇసిజి, బిపి, ఎత్తు, బరువుకు సంబంధించి ఉచితంగా డయాగ్నొసిస్‌ను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు నిర్వహించారు. ఈ క్యాంపులో 80 మంది ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. అనన్య చారిటబుల్ ట్రస్టు ఏర్పాటై ఐదేళ్లవుతున్న సందర్భంగా ఉత్సవాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ సెక్రటరీ అల్లూరి పార్వతి, వ్యవస్థాపకులు శాఖరి మురళీకృష్ణ ఆదివారం ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ తర్వాత అత్యధిక మంది పలు రోగాలకు గురౌతున్నందున ఇలాంటి పరీక్షలు అన్నిచోట్లా అవసరమని తెలిపారు. అనన్య ట్రస్ట్ కోశాధికారి రామలింగ స్వామి, సభ్యులు రవితేజ, బోండా అప్పలరాజు పాల్గొన్నారు. మెడికవర్ నుంచి వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మందులను ఉప్పలూరి హైమావతి డొనేట్ చేశారు.



పరీక్షలు చేస్తున్న వైద్యులు

అనంతబాబును శిక్షించాలి

- టిడిపి నాయకులు నేత నాగేశ్వరరావు

ప్రజాశక్తి- నర్సీపట్నంటౌన్: దళిత యువకుడిని హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబుకి ఆ పార్టీ నేతలు కొమ్ము కాయడం సిగ్గు చేటని నర్సీపట్నం టీడీపీ నాయకులు నేతల నాగేశ్వరరావు విమర్శించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన వైసిపి ఎమ్మెల్సీ అనంతబాబుకి కోర్టు షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో విడుదలైన ఆయనకు అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికి ఊరేగించడం దారుణమన్నారు. ఈ ఘటనతో వైసిపి ప్రభుత్వం దళిత వ్యతిరేక ప్రభుత్వమని రుజువు అయిందన్నారు. చిన్న చిన్న నేరాలు చేసిన దళితులు, బలహీన వర్గాల వారు సంవత్సరాల తరబడి జైల్లో మగ్గుతున్నారన్నారు. రాష్ట్రంలో దళితులు ఎమ్మెల్సీ అనంతబాబుకి రాజకీయ స్థానం లేకుండా భూస్థాపితం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.